క్లుప్తంగా

ఘనంగా డోలోత్సవం

అర్వపల్లి : అర్వపల్లిలోని శ్రీయోగానందలక్ష్మీన ర్సింహస్వామి ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా శుక్రవారం డోలోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఊయలలో నర్సింహ స్వామి, అమ్మవార్లు శ్రీదేవి, భూదేవి విగ్రహాలను ఉంచి వేద మంత్రాల మధ్య డోలోత్సవాన్ని జరిపారు. అంతకు ముందు ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో దేవాలయ ఉత్సవ కమిటీ చైర్మన్ అనిరెడ్డి రాజేందర్‌రెడ్డి, అర్చకులు రాంబాబుఅయ్యంగార్, పవన్‌కుమార్, స్వామి సేవకులు, భక్తులు పాల్గొన్నారు.

విరాళం అందజేత

మద్దిరాల : కుక్కడంలో నిర్వహించే బొడ్రాయి ఉత్సవాలకు గ్రామానికి చెందిన ముదిరాజ్ సొసైటీ సభ్యులు రూ.2,00,116లు, గ్రామ మాజీ ఉప సర్పంచ్ బీసు పూలమ్మ వీరన్న రూ.10,116ల విరాళాలను శుక్రవారం ఉత్సవ కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ముక్కాల అవిలమల్లు, వల్లపు కళింగం, మద్దెల భిక్షపతి, పులుగుజ్జ నాగయ్య, బీసు పెద్ద వీరన్న, బింగి సోమయ్య ,లింగంపెల్లి మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

పూజా సామగ్రి అందజేత

పెన్‌పహాడ్ : నాగులపహాడ్ గ్రామంలోని శ్రీ త్రికుటేశ్వర దేవాలయానికి గ్రామానికి చెందిన ఎల్క ఆరెమ్మ-కనకయ్య, గురుజ ముత్తమ్మ -లచ్చయ్యల జ్ఞాపకార్థం ఎల్క సైదులుగౌడ్-మమతలు శుక్రవారం రూ. 5వేల విలువ చేసే పూజా సామగ్రి అందజేశారు. దీపారాధన కుందులతో పాటు పూజా సామగ్రిని ఉత్సవ కమిటీ చైర్మన్ సంకరమద్ది సుధీర్‌రెడ్డికి అందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఉత్సవ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

భక్తులకు అన్నదానం

తుంగతుర్తి : కొత్తగూడెంలోని స్వయంభు శంభు లింగేశ్వరస్వామి ఆలయంలో మహాశివ రాత్రి వేడుకలను పురస్కరించుకొని శుక్రవారం ఆలయ చైర్మన్ దొనకొండ రమేష్-సంధ్య దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో అర్చకులు కాంతయ్య, భక్తులు నిరంజన్‌రెడ్డి, శ్రీకాంత్, సతీష్, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

మాజీ సర్పంచ్ మృతి

తిరుమలగిరి : మండల పరిధిలోని తాటిపాములకు చెందిన మాజీ సర్పంచ్ తూర్పునూరి మల్లికాంభ శుక్రవారం మృతి చెందారు. మల్లికాంభ మృత దేహాన్ని వివిధ పార్టీల నాయకులు సందర్శించి నివాళులర్పించారు.

ఇసుక ట్రాక్టర్ పట్టివేత

తిరుమలగిరి : తాటిపాముల గ్రామ శివారులోని బిక్కేరు వాగు నుంచి ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్‌ను శుక్రవారం పట్టుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ సత్యనారాయణ తెలిపారు. అనుమతులు లేకుండా ఇసుకను తరలిస్తే కేసులు నమోదవుతాయని హెచ్చరించారు.

దేశంలో కాంగ్రెస్ గెలవడం అవసరం

కోదాడ : దేశంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం చారిత్రాత్మక అవసరమని, ప్రజలు ఈ విషయంలో ఆలోచించి నిర్ణయం తీసుకోవాలని సమాచార హక్కు మాజీ కమిషనర్ వర్రె వెంకటేశ్వర్లు కోరారు. శుక్రవారం పట్టణంలో సమాచార హక్కు వికాస సమితి ఆధ్వర్యంలో సమాచార హక్కు చట్టం-2005పై నిర్వహించిన అవగాహన సదస్సులో ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ప్రభుత్వాలు చేస్తున్న చట్టాలు, పాలన వ్యవహారాలు సామాన్యులు తెలుసుకొనే విధంగా సమాచారహక్కు చట్టాన్ని ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ దేశంలో మరోసారి అధికారంలోకి రావాలన్నారు.

వైభవంగా మహాశివరాత్రి వేడుకలు


భానుపురి : విద్యానగర్‌లోని శ్రీరామలింగేశ్వరస్వామి ఆలయంలో పూజలు చేస్తున్న భక్తులు


సూర్యాపేట రూరల్ : పిల్లలమర్రి ఎరకేశ్వర స్వామి ఆలయంలో పూజలు చేస్తున్న భక్తులు


పిల్లలమర్రిలోని ఎరకేశ్వర స్వామి


సూర్యాపేట రూరల్ : పిల్లలమర్రిలో క్యూలో వెళ్తున్న భక్తులు


తుంగతుర్తి : వెంపటిలో పూజలు చేస్తున్న ఎమ్మెల్యే సామేల్


సూర్యాపేట రూరల్ : పిల్లలమర్రిలో పూజల్లో పాల్గొన్న ఆర్డీఆర్


పెన్‌పహాడ్ : నాగులపహాడ్ త్రికుటేశ్వర ఆలయంలో భక్తులు..

భానుపురి : సూర్యాపేట పట్టణ వ్యాప్తంగా మహాశివరాత్రి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని పాత శివాలయం, రామలింగేశ్వరస్వామి దేవాలయం, సంతోషిమాత దేవాలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు.

ఆధ్యాత్మిక చింతన అలవర్చుకోవాలి

ప్రతిఒక్కరూ ఆధ్యాత్మిక చింతన అలవర్చుకోవాలని మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి అన్నారు. మహా శివరాత్రి ఉత్సవాల్లో భాగంగా బాలాజీ నగర్‌లో నిర్వహించిన భద్రకాళి సహిత వీరభద్ర స్వామి కల్యాణోత్సవంలో ఆయన పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, 31వ వార్డు కౌన్సిలర్ కొండపల్లి నిఖిల దిలీప్ రెడ్డి, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

పెన్‌పహాడ్ : శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని మండల కేంద్రంలోని శ్రీ శంభులింగేశ్వర ఆలయం, నాగులపహాడ్ శ్రీ త్రికుటేశ్వర ఆలయం, అనంతారంలోని శ్రీ శంభులింగేశ్వర స్వామి దేవాలయాల్లో భక్తులు శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. నాగులపహాడ్‌లోని శ్రీ త్రికుటేశ్వర ఆలయంలో మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి, ఏఐసీసీ సభ్యుడు రాంరెడ్డి సర్వోత్తమ్‌రెడ్డిలు ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి, ఉత్సవ కమిటీ చైర్మన్ సంకరమద్ది సుధీర్‌రెడ్డి, మాజీ ఎంపీపీ మండలి జ్యోతిలింగయ్య తదితరులు పాల్గొన్నారు.

సూర్యాపేట రూరల్ : పిల్లలమర్రిలోని పురాతన శివాలయాల్లో మహా శివరాత్రి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. వేడుకల్లో మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి, టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి పటేల్ రమేష్‌రెడ్డి దంపతులు, రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ బచ్చలకూరి శ్రీనివాస్, శివాలయ కమిటీ చైర్మన్ కొట్ల సైదులుగౌడ్ పాల్గొన్నారు.

తిరుమలగిరి : తిరుమలగిరి మున్సిపాలిటీలోని శివాలయంలో, జలాల్‌పురం అష్ట లింగేశ్వర స్వామి ఆలయంలో, వివిధ గ్రామాల్లో భక్తులు శుక్రవారం మహా శివరాత్రి వేడుకలను ఘనంగా నిర్వహించారు. జలాల్‌పురం అష్ట లింగేశ్వర స్వామి ఆలయంలో ఎమ్మెల్యే మందుల సామేల్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు వై.నరేష్, సుంకరి జనార్దన్, బత్తుల శ్రీను, రాపాక సోమేష్ పాల్గొన్నారు.

ఘనంగా పార్వతీ పరమేశ్వరుల కల్యాణం

తిరుమలగిరిలోని వినాయక ఆలయంలో శుక్రవారం పార్వతీ పరమేశ్వరుల కల్యాణం ఘనంగా నిర్వహించారు. వేడుకల్లో సంకెపల్లి నర్సింహారెడ్డి, తునికిపాటి రాంబాబు, గజ్జెల శేఖర్, సామ ఆంజనేయులు, రాపాక సోమేష్ పాల్గొన్నారు.

మద్దిరాల : ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతనను అలవర్చుకోవాలని ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు. మహాశివరాత్రి ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం మండల కేంద్రంలోని శ్రీపార్వతీరామలింగేశ్వరస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ముక్కాల అవిలమల్లు, ఎంపీటీసీ మార్త అనిత కృష్ణమూర్తి పాల్గొన్నారు.

అర్వపల్లి : జాజిరెడ్డిగూడెం, కొమ్మాల, పర్సాయపల్లి, బొల్లంపల్లి, అర్వపల్లి తదితర గ్రామాల శివాలయాల్లో శుక్రవారం మహాశివరాత్రి వేడుకలను వైభవంగా నిర్వహించారు. తిమ్మాపురంలోని సూర్యక్షేత్రాన్ని భక్తులు పెద్ద సంఖ్యలో దర్శించుకొని క్షేత్రం ఆవరణలోని శివాలయంలో పూజలు చేశారు.

వైభవంగా నాగ ప్రతిష్ఠ

అర్వపల్లి సమీపంలోని చిన్నగుట్టపై ఉన్న ఉమామహేశ్వరస్వామి ఆలయ ఆవరణలో శుక్రవారం నాగ ప్రతిష్ఠను వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సుబ్రహ్మణ్యేశ్వరస్వామి విగ్రహాన్ని ప్రతిష్ఠించి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త పులిచర్ల కృష్ణమూర్తి, అమృత, పులిచర్ల నాగరాజు, సుమలత, సోమలక్ష్మి పాల్గొన్నారు.

చివ్వెంల : మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో శుక్రవారం మహాశివ రాత్రి వేడుకలను ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఉదయాన్నే శివాలయాలకు వెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండల పరిధిలోని ఉండ్రుగొండ శివాలయానికి భక్తులు అధిక సంఖ్యలో హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు జూలకంటి జీవన్ రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ధరావతు వీరన్న నాయక్ పాల్గొన్నారు.

నాగారం : మహాశివరాత్రి పర్వదిన వేడుకలను మండలంలోని ఆయా గ్రామల్లో భక్తులు శుక్రవారం ఘనంగా జరుపుకున్నారు. నాగారం, ఫణిగిరి గ్రామాల్లోని శివాలయాల్లో, వర్ధమానుకోటలోని ఏకాంబేశ్వరస్వామి ఆలయంలో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

తుంగతుర్తి : మండలంలో మహాశిరాత్రి వేడుకలను భక్తులు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల పరిధిలోని వెంపటి, వెలుగుపల్లి, కొత్తగూడెం, అన్నారం గ్రామాల్లోని శివాలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎమ్మెల్యే మందుల సామేల్ తుంగతుర్తి, వెంపటి గ్రామాల్లోని శివాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు సంకినేని రవీందర్‌రావు, దొంగరి గోవర్ధన్, ఓరుగంటి సత్యనారాయణ, పెండెం రామ్మూర్తి, అజయ్‌కుమార్, కొండ రాజు, రాంబాబు, రాజయ్య, వెంకట్రామనర్సమ్మ, గంగరాజు తదితరులు పాల్గొన్నారు.

నూతనకల్ : మండల కేంద్రంలోని శంభులింగేశ్వర స్వామి ఆలయంతో పాటు వివిధ గ్రామాల్లోని ఆలయాల్లో మహాశివరాత్రి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు.


భానుపురి : విద్యానగర్‌లోని శ్రీరామలింగేశ్వరస్వామి ఆలయంలో..


భానుపురి : పాత శివాలయంలో పూజలు చేస్తున్న భక్తులు


తిరుమలగిరిలో పార్వతీ పరమేశ్వరుల కల్యాణం..


చివ్వెంల : స్వామి వారి దర్శనానికి బారులుదీరిన భక్తులు


అర్వపల్లి : తిమ్మాపురంలోని సూర్య క్షేత్రంలో..


నూతనకల్‌లో పూజలు చేస్తున్న భక్తులు


నాగారంలోని శివాలయంలో క్యూలో వెళ్తున్న భక్తులు


తిరుమలగిరి : జలాల్‌పురంలో పూజలు చేస్తున్న ఎమ్మెల్యే


భానుపురి : వీరభద్రస్వామి కల్యాణ వేడుకలో పాల్గొన్న ఆర్డీఆర్


తుంగతుర్తి : వెంపటిలో పూజలు చేస్తున్న భక్తులు

ఫ్లైఓవర్ నిలిపి వేయాలని ఎమ్మెల్యేకు వినతి


తిరుమలగిరిలో ఎమ్మెల్యేకు వినతిపత్రం ఇస్తున్న వ్యాపారులు, ఇళ్ల యజమానులు

తిరుమలగిరి : తొర్రూరు-వలిగొండ జాతీయ రహదారి నిర్మాణంలో భాగంగా స్థానిక చౌరస్తాలో మంజూరైన ఫ్లైఓవర్ నిర్మాణాన్ని నిలిపి వేయాలని మండల కేంద్రానికి చెందిన వ్యాపారులు, ఇళ్ల యజమానులు శుక్రవారం ఎమ్మెల్యే మందుల సామేల్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఫ్లైఓవర్ నిర్మించడం వల్ల వ్యాపారాలు పూర్తిగా దెబ్బ తింటాయని తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే మందుల సామేల్ మాట్లాడారు. ఫ్లైఓవర్ నిర్మాణం వల్ల 300 కుటుంబాలు ఇబ్బందులు పడుతున్నాయి కాబట్టి ఈ విషయాన్ని ఉన్నతాధికారులకు, హైవే అధికారులకు, సీఎం దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు వై.నరేష్, మూల అశోక్‌రెడ్డి, బత్తుల శ్రీను, పాలకుర్తి రాజయ్య, సుంకరి జనార్దన్, రాపాక సోమేష్, సామ ఆంజనేయులు, గుండా భాస్కర్, గజ్జెల శేఖర్, రాజు, జగిని రాజేశ్వర్, మల్లయ్య, చేను శ్రీనివాస్, నాగయ్య పాల్గొన్నారు.

కంఠమహేశ్వర స్వామికి జలాభిషేకం

భానుపురి : పట్టణంలో కంఠ మహేశ్వర స్వామి సురమాంబ దేవి 6వ కల్యాణ మహోత్సవం సందర్భంగా పట్టణ కల్లుగీత పారిశ్రామిక సహకార సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం జలాభిషేకం నిర్వహించారు. స్వామి అమ్మవార్లకు అభిషేకం, పంచామృత స్నానం, పుష్పాదివాసం, ఫలాదివాసం, వస్త్ర అలంకరణ కార్యక్రమాలు జరిపారు. ఈ వేడుకల్లో పట్టణ కల్లుగీత పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షుడు రాపర్తి పెద్ద శ్రీనివాస్ గౌడ్, ఉపాధ్యక్షుడు ఏలుగురి గోవింద్, ప్రధాన కార్యదర్శి గుణగంటి కృష్ణ, కోశాధికారి కెక్కిరేణి సత్యనారాయణ, డైరెక్టర్లు బొమ్మగాని మారయ్య, పాడిశెట్టి వెంకన్న, అయితగాని జనార్దన్, ఎల్గురి లక్ష్మమ్మ, కప్పల శశిరేఖ గౌడ్, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.


జలబిందెలతో వెళ్తున్న గౌడ సంఘం పెద్దలు

బూర నర్సయ్య గెలుపునకు కృషి చేయాలి

నూతనకల్ : భువనగిరి పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి బూర నర్సయ్యగౌడ్ గెలుపు కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని నియోజకవర్గ కన్వీనర్ కాప రవికుమార్ కోరారు. శుక్రవారం మండల కేంద్రంలో నిర్వహించిన బీజేపీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. దేశాభివృద్ధి కోసం మోదీ అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలకు మద్దతుగా నర్సయ్యగౌడ్‌ను గెలిపించాలని ఓటర్లను కోరారు. కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు మద్ది సంజీవరెడ్డి, బొల్క కుమార్, జక్కుల ఉప్పలయ్య, పాల్వాయి వెంకటమల్లు, ముత్తయ్య, మధు, భవానిశంకర్, ముత్యం వీరబాబు పాల్గొన్నారు.

మహిళా సాధికారత దిశగా అడుగులు వేయాలి


సూర్యాపేట టౌన్ : సన్మానంలో పాల్గొన్న మున్సిపల్ చైర్ పర్సన్


తిరుమలగిరిలో పారిశుద్ధ్య కార్మికులకు సన్మానం..


అర్వపల్లిలోని సెర్ప్ కార్యాలయంలో వీఓఏలు, సిబ్బందికి సన్మానం..

సూర్యాపేటటౌన్ : ప్రభుత్వాలు మహిళా సాధికారత దిశగా అడుగులు వేయాలని మున్సిపల్ చైర్ పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణ అన్నారు. శుక్రవారం మహిళా దినోత్సవం సందర్భంగా జిల్లా బ్యూటీ పార్లర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని బాల భవన్‌లో మహిళలకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బ్యూటీ పార్లర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మన్నెం పద్మావతిరెడ్డి, ఉమా, రోజా, యాకలక్ష్మి పాల్గొన్నారు.

పోరాటం కొనసాగించాల్సిందే

మహిళలు సమానత్వం కోసం పోరాటం కొనసాగించాలని డీటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షురాలు జె.రమణ అన్నారు. శుక్రవారం మహిళా దినోత్సవం సందర్భంగా జిల్లా కేంద్రంలో డీటీఎఫ్ ఆధ్వర్యంలో మహిళా ఉపాధ్యాయులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర కౌన్సిలర్ సీహెచ్.కవిత, మాధవి, స్నేహలత, పుష్పలత పాల్గొన్నారు.

మహిళల హక్కులకై పోరాడుదాం

దురాజ్‌పల్లి : సమాజంలో మహిళలకు పురుషులతో సమాన హక్కులు కల్పించాలని పీఓడబ్ల్యూ జిల్లా అధ్యక్షుడు చంద్రకళ అన్నారు. జిల్లా కేంద్రంలోని కుడకుడ శివారులోని లెనిన్ నగర్‌లో శుక్రవారం అంతర్జాతీయ శ్రామిక మహిళా దినోత్సవం నిర్వహించారు. కార్యక్రమంలో ఐఎఫ్‌టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి వీరబోయిన రమేష్, పీఓడబ్ల్యూ జిల్లా ఉపాధ్యక్షులు సూరం రేణుక పాల్గొన్నారు.

సూర్యాపేట రూరల్ : మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఇమాంపేట ఆదర్శ పాఠశాలలో శుక్రవారం సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.

తిరుమలగిరి : అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మున్సిపాలిటీలో పని చేస్తున్న పారిశుద్ధ్య కార్మికులను, వ్యాపారులను శుక్రవారం ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో అధ్యక్షుడు మందడి పద్మారెడ్డి, ప్రధాన కార్యదర్శి కందుకూరి లక్ష్మయ్య, కోశాధికారి సురేష్, సుందర్, గిరి, సోమేశ్వర్, రమేష్ పాల్గొన్నారు.

మహిళ లేనిదే సృష్టి లేదు..

అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని అనంతారం మోడల్ స్కూల్‌లో పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు.


సూర్యాపేట రూరల్ : విద్యార్థినుల ప్రదర్శన..

తుంగతుర్తి : మహిళలు అన్నిరంగాల్లో రాణించాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తాటికొండ సీతయ్య అన్నారు. మహిళ దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం మండల కేంద్రంలో ఎంపీపీ గుండగాని కవితను శాలువాలతో ఘనంగా సన్మానించారు.

అర్వపల్లి : అర్వపల్లిలోని నాగారం కేజీబీవీలో శుక్రవారం మహిళా దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా సీఆర్‌టీలు, బాలికలు కలిసి కార్డుబోర్డుపై మహిళాశక్తి చిత్రాన్ని ప్రదర్శించారు.

సెర్ప్ కార్యాలయంలో..

అర్వపల్లిలోని సెర్ప్ కార్యాలయంలో సీసీ పద్మావతి, అకౌంటెంట్ లింగంపల్లి ఈశ్వరి, వీఓఏలను శుక్రవారం ఏపీఎం మల్లేష్, సీసీ నగేష్ సన్మానించారు. జాజిరెడ్డిగూడెంలోని మొదటి అంగన్‌వాడీ కేంద్రంలో టీచర్ కడెం అంజమ్మను సన్మానించారు.

ఆత్మకూర్(ఎస్) : మహిళల హక్కులకు పోరాటం చేస్తామని పీఓడబ్ల్యూ జిల్లా నాయకురాలు గునగంటి నీలమ్మ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో అంతర్జాతీయ శ్రామిక మహిళా పోరాట దినోత్సవాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో డేగల పద్మ, వారాల సంధ్య, భారతమ్మ, వినోద పాల్గొన్నారు.

నాగారం : మహిళలు పితృస్వామిక ఆధిపత్యానికి వ్యతిరేకంగా పోరాడాలని ప్రగతిశీల మహిళాసంఘం జిల్లా నాయకురాలు బయ్య జయమ్మ అన్నారు. శుక్రవారం డి.కొత్తపల్లి గ్రామంలో పీఓడబ్ల్యూ ఆధ్వర్యంలో మహిళలను సన్మానించి మాట్లాడారు.

వ్యతిరేకంగా పోరాడాలి..

మోదీ అనుసరిస్తున్న మతోన్మాద విధానాలకు వ్యతిరేకంగా అంతర్జాతీయ మహిళా శ్రామిక పోరాట దినోత్సవం స్ఫూర్తితో ఉద్యమించాలని ప్రగతిశీల మహిళా సంఘం జిల్లా కమిటీ సభ్యురాలు భద్రమ్మ పిలుపునిచ్చారు. శుక్రవారం పసునూర్‌లో పీఓడబ్ల్యూ గ్రామ కమిటీ ఆధ్వర్యంలో మాట్లాడారు. కార్యక్రమంలో పీఓడబ్ల్యూ నాయకులు పాల్గొన్నారు.



దురాజ్‌పల్లి : కుడకుడలో పీఓడబ్ల్యూ నాయకులు



ఆత్మకూరులో సమావేశంలో పాల్గొన్న మహిళలు